సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

శుక్రవారం | 12 జనవరి 2024 | పేజీలు 8

### స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో చిత్తూరుకు మెరుగైన ర్యాంక్

# రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో చిత్తూరు నగరపాలక సంస్థ జాతీయ స్థాయిలో మెరుగైన ర్యాంకు సాధించింది. స్వచ్ఛ సర్వేక్షన్ -2023 ఫలితాలను కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ఈ ఫలితాల్లో జాతీయ స్థాయిలో చిత్తూరు నగరపాలక సంస్థ 143 సాధించినట్లు నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. 1-10 లక్షల జనాభా కేటగిరీలో జాతీయ స్థాయిలో 446 నగరాలతో పోటీపడుతూ చిత్తూరు నగరపాలక సంస్థ 143వ సాధించింది. రాష్ట్ర స్థాయిలో 31 నగరాలతో పోటీపడుతూ 9వ స్థానంలో నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షన్ లో గత ఏడాది ర్యాంకు 153 కంటే 10 ర్యాంకులు మెరుగుపరచుకుంది. గత ఏడాది 382 నగరాలు పోటీ పడగా, ఈ ఏడాది 446 నగరాలు పోటీపడ్డాయి. జనాభా పరంగా మనకంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలతో దీటుగా పోటీపడుతూ పారిశుద్ధ్యం, ఇంటింటి చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ, ఓడిఎఫ్ ప్లస్, సిటిజన్ ఫీడ్బ్యాక్ కేటగిరీలో గతంలో కంటే మెరుగైన మార్కులు సాధించింది. 2022లో 3,433.86 మార్కులు మిగతా 2 లో

### భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఒక

# చారిత్రాత్మక ఘట్టం

- చిత్తూరు ఎంపీ రెడ్డప్ప



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని అమరావతిలో ఆవిష్కరించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి చరిత్ర లో నిలిచిపోతారని చిత్తూరు ఎంపీ పార్లమెంటు సభ్యులు ఎన్. రెడ్డప్ప పేర్కొన్నారు.సామాజిక సమతా సంకల్పం జన్ బాగీదరి కార్యక్రమంలో బాగంగా గురువారం ఉదయం నగర పాలక సంస్థ మేయర్ ఆముదా, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు,డి ఆర్ ఓ,యన్. రాజశేఖర్‌లతో కలిసి పట్టణంలోని దర్గా సర్కిల్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యం పి మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఈ నెల 19 న అమరావతి నందు ఆవిష్కరించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి తలపెట్టినటువంటి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేయడం మిగతా 2 లో

### గోకులాపురం గ్రామం లో

# ఉరకలేసిన ఉత్సాహం.!

గోకులాపురం గ్రామం లో ఉరకలేసిన ఉత్సాహం.!

కోడిగిత్తల జోరు.. కుర్ర కారు హుషారు

వేల సంఖ్యలో జనం వందల సంఖ్యలో పశువులు తో నిండిన గ్రామం

సంక్రాంతికి పండుగ మునుపే పశువుల పండుగ

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం మండలంలోని అనుపల్లి పంచాయతీలో గల గోకులాపురం గ్రామంలో సంక్రాంతి పండగ మునిపే పశువుల పండుగ సంబరాలు మొదలైంది. వేల సంఖ్యలో జనం వందల సంఖ్యలో పశువులు రావడంతో పశువుల పండగ



కోలాహాలంగా నిర్వహించారు. అనుపల్లి పంచాయతీ గోకులాపురం తో పాటు పరిసర గ్రామాల నుంచి పశువులను గురువారం ఉదయం తొలుకొచ్చారు. అక్కడ పశువులకు,గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేతరం ఎద్దులకు ,ఆవులకు, దూడలకు, కొమ్ములు చెరిగి, రంగులు వేసి కొప్పులను తొడిగి రాజకీయ నాయకులు, సినీ నటులు, దేవుళ్ళ ఫోటోలు, రంగు కాగితాలు అంటించిన చెక్క పలకలతో పాటు, నగదు, దుస్తులు, విలువైన వస్తు సామాగ్రిని కట్టారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో నడివీధిలో అల్లినీ గ్రామస్తులు ఏర్పాటు చేయడం తో పశువులను గుంపులు గుంపులుగా వదిలారు. అప్పటికే

# ఏర్పేడు మండలం అభివృద్ధికి కృషి

- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** గడపగడపకు వైయస్సార్ పార్టీ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు మండలం, మిట్రిమంద గ్రామంలో బియ్యపు మధుసూధన్ రెడ్డికి ఆ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పలికారు. రానున్న ఎన్నికలల్లో జగనన్నకు తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అలాగే అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి మిట్రిమంద సర్పంచ్ సుధీర్, మాజీ ఎంపీటీసీ మస్తాన్, కృష్ణారెడ్డి గోవర్ధన్ రెడ్డి, మిగతా 2 లో

### మామిడి పంటకు సకాలంలో సస్యరక్షణ చర్యలతో

# పంట అధిక దిగుబడి!

- చిత్తూరు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధు సూధన్ రెడ్డి

**ఐరాల,(మేజర్ న్యూస్)** మామిడి పంటకు తెగుళ్లు ఆశించకుండా మామిడి రైతులు ముందు జాగ్రత్త చర్యగా రైతులు అనుచరించ వలసిన సస్యరక్షణ చర్యలు చేపట్టితే మామిడి పంట అధిక దిగుబడి వస్తోందని చిత్తూరు జిల్లా ఉద్యాన శాఖ జిల్లా అధికారి మధుసూదన్ రెడ్డి, సూచించారు.ఐరాల మండలంలో ని పొలకల రైతు భరోసా కేంద్రం లో గురువారం జరిగిన మామిడి రైతులకు తెగుళ్ళు నివారణ చర్యలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మధుసూదన్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూప్రస్తుత సీన్ లో మామిడి పంట కు ప్రధానంగా తేన మంచు, తామర, మిగతా 2 లో

# సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళతాం

: వీఆర్ఏ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.అంజి



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించక పోతే సమ్మెకు వెళతామని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.అంజి, గౌరవ అధ్యక్షులు చైతన్య లు తెలిపారు. గురువారం జిల్లా పాలనాధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు విజయవాడ అలంకార్ సెంటర్ లో వీఆర్ఏలు దీక్ష చేస్తున్న ధర్నా చౌక్ లోకి వచ్చి మన ప్రభుత్వం వచ్చిన వారంలోపే మన వీఆర్ఏలకు తెలంగాణ కన్నా ఒక వెయ్యి రూపాయలు జీతం ఎక్కువగా ఉంటుందని హామీ ఇచ్చారని అన్నారు. అలాగే నామినీ సమస్య పరిష్కారం చేస్తానని, ప్రమోషన్లలో 70శాతం పర్సంటేజ్ ఇస్తానని టీఏ, డీఏలు 300 ఉండేది 500 కు పెంచుతానని తెలిపారని అన్నారు. ఆనాడు మాట ఇచ్చి నేటికి కూడా ఆయన మాట నిలుపుకోలేదని తెలిపారు. 3నెలలలో ముఖ్యమంత్రి పదవీ కాలం పూర్తి అవుతున్న వీఆర్ఏలకు ఇచ్చిన మాట నిలబెట్టుకో లేక వీఆర్ఏలకు అన్యాయం మిగతా 2 లో

- వేడుకగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి హాకీ ఛాంపియన్షిప్ పోటీలు
- హాకీ పోటీలను ప్రారంభించిన తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



### భారత జాతీయ క్రీడ హాకీలో

# సత్తా చాటాలి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
జాతీయ స్థాయిలో పాల్గొంటున్న క్రీడాకారులు హాకీ పోటీలలో రాష్ట్రానికి దేశానికి పేరు తెచ్చే విధంగా క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతలుగా నిలవాలని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆకాంక్షించారు. రెండు రోజులు పాటు రాష్ట్రస్థాయిలో నిర్వహించే 14వ హాకీ ఆంధ్రప్రదేశ్ జూనియర్ మెన్ ఛాంపియన్షిప్ 2024 పోటీలు గురువారం ఎస్వీయూ క్రీడా మైదానం వేదికగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోహిత్ రెడ్డి హాజరై రాష్ట్రస్థాయి హాకీ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించారు. ముందుగా హాకీ క్రీడలో పాల్గొనేందుకు తరలివచ్చిన మిగతా 2 లో

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు :మాజీ ఎంపీ చింతా మోహన్

- అభ్యర్థులు ఎంపిక తుది నిర్ణయం అధిష్టానందే!



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్, తన అనుచరులతో కలసి ప్రజలను కలసి కరపత్రాలు పంపిణీ చేసి,మీడియా సమావేశం నిర్వహించారు. ధరలు,పన్నులు, నిరుద్యోగాన్ని తగ్గించగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటే, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ,అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, సమ్మెలపై హామి, సర్పంచులకు నిధులు లేవు- విధులు నిధులు యధాతదం, ప్రభుత్వ ఉద్యోగుల,ఉపాధ్యాయుల పాత పింఛన్ విధానం కాంగ్రెస్ తోనే సాధ్యం, రైతులకు రుణమాఫీ,గిట్టుబాటు ధర కాంగ్రెస్తోనే సాధ్యం, నిరుద్యోగం బాగా పెరిగింది-ప్రతి ఒక్కరికి నిరుద్యోగ భృతి, దుగ్గరాజ పట్టణం, మన్నవరం, శ్రీకాళహస్తి,నడికుడి మిగతా 2 లో

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఒక

# చారిత్రాత్మక ఘట్టం

చాలా సంతోషంగా ఉందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై గౌరవంతో అమరావతి నందు 125 అడుగుల విగ్రహాన్ని సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి మనందరం అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్ర గురించి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 19న అమరావతి నందు 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించినన్న నేపథ్యంలో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెల 9వ తేదీ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 19న అమరావతి నందు రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి గ్రామ, వార్డు సచివాలయం నుండి ఐదు మంది చొప్పున జిల్లా నుండి 60 బస్సుల ద్వారా అమరావతికి పంపించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అధికారులు,ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించిన ఆతర్వాత మేయర్,యం పి.జెసి జెండా ఊపి ర్యాలీ ని(ప్రారంభించారు. ఈ. ర్యాలీ దర్గా సర్కిల్ నుండి యం ఎస్ ఆర్ సర్కిల్, గాంధీ సర్కిల్ ద్వారా పి సి ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే ఛాయా చిత్రా ప్రదర్శన కు ఈ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, జడ్పీ సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణీ డాక్టర్ ప్రభావతి దేవి,పశు సంవర్ధ శాఖ జెడి.డాక్టర్ యం. ప్రభాకర్, బి సి సంక్షేమ సాధికారత అధికారి రబ్బానీ బాషా, గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఎస్.మూర్తి,ఎస్ సి కార్పొరేషన్ ఈడీ నరసింహులు వివిధ శాఖల సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**:మాజీ ఎంపీ చింతా మోహన్**

ప్రాజెక్టులు పూర్తి కాంగ్రెస్ తోనే, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ,మైనారిటీ విద్యార్థులు అందరికీ స్కాలర్‌షిప్పులు,ఫైనాన్స్ కార్పొరేషన్లు, ప్రతి నిరుపేద మహిళలకు రెండు బెడ్ రూముల ఇండ్లు,అప్పులు మాఫీ,తెలంగాణ కర్ణాటకలో ప్రతి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, సిలిండర్ 500 రూపాయలకు,నిరుద్యోగ భృతి, నిరుపేదలకు 10 కిలోల ఉచిత బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,పింఛన్ల పెంపు,రైతు రుణమాఫీ గ్యారెంటీ. అందుకే అందరం చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ను ఆంధ్రాలో, కేంద్రంలో గెలిపిద్దాం అంటూ ముంద్రించిన కరపత్రాలను ప్రజలకు పంచారు. సత్యవేడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరు అని ప్రశ్నించగా, పని చేసే వారికి తగిన గుర్తింపు కాంగ్రెస్ లో ఉంటుందని, అభ్యర్థిని అధిష్టానం

## మొదటి పేజీ తరువాయి

నిర్ణయిస్తుందని తిరుపతి మాజీ ఎంపీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,చింతా మోహన్ అన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కర్ణాటక తెలంగాణ సలహాలు ఆంధ్ర ప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ అధికారం చేపడుతుందని ఆయన తెలిపారు. ఉపాధి కల్పన కోసం శ్రీ సిటీని ఏర్పాటు చేసిన దానిలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం ఉందని ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చారు.

స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో చిత్తూరుకు మెరుగైన ర్యాంక్

# రాష్ట్రస్థాయిలో 9వ ర్యాంకు

సాధించగా.. 2023లో 5,174.45 మార్కులు సాధించింది. అమృత్2.0లో భాగంగా సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు మంజూరయ్యాయి. ఇవి పూర్తై అందుబాటులోకి వేస్తే మహానగరాలకు దీటుగా మరింత మెరుగైన ర్యాంకు సాధించే అవకాశం ఉంది. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో మెరుగైన ఫలితాలు సాధించడంపై కమిషనర్ డా. జె అరుణ నగర ప్రజలకు అభినందనలు తెలిపారు.

భారత జాతీయ క్రీడ హాకీలో

# సత్తా చాటాలి

రాష్ట్రంలోని 26 జిల్లాల క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజే బాగా ఆడాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా హాకీ బ్యాట్ చేత బట్టి కాసేపు క్రీడాకారులతో ఆడుతూ చిన్నప్పటి జ్ఞాపకాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. ఈ హాకీ పోటీల నిర్వహణకు తుడా ఛైర్మెన్ మోహిత్ రెడ్డి రూ.50 వేలు నగదును నిర్వహకులు, జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డి, ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. జాతీయ క్రీడలో బాగా రాణించి గొప్ప గుర్తింపును తెచ్చుకోవాలని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్ షిప్ - 2024 పోటీలలో జాతీయ స్థాయి క్రీడాకారులు పాల్గొంటుండటం గొప్ప విషయమన్నారు. క్రీడా స్ఫూర్తితో మిగిలిన క్రీడాకారులు కూడా మెళకువలు నేర్చుకోవడంతో పాటు మెరుగైన ఆటతీరును ప్రదర్శిస్తారని ఆశించారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి రజినీ అంతర్జాతీయ స్థాయిలో హాకీ గోల్ కీపర్‌గా రానిస్తుండటం గర్వకారణంగా ఉందన్నారు. జిల్లా, రాష్ట్రం పేరును ఇనుమడింప చేసేలా ఆత్మవిశ్వాసంతో కృషి చేయాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఏపీ హాకీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చాణక్య రాజు మాట్లాడుతూ.. తిరుపతి వేదికగా నిర్వహించే హాకీ టోర్నీలకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు వివరించారు. హాకీ క్రీడ పట్ల యువత ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలియజేశారు. నేడు, రేపు నెల హాకీ పోటీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి థామస్ పీటర్, పీఈటీ అండ్ పీడీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు సుబ్రమణ్యం రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఏర్పేడు మండలం అభివృద్ధికి కృషి

గోపాల్ రెడ్డి, గోపి రాయల్, ఈశ్వరయ్య, బాలయ్య, సురేష్, చంద్రారెడ్డి ,ఏకాంబరం రెడ్డి తదితరులు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గున్నేరి కిషోర్ రెడ్డి,కునాటి రమణయ్య యాదవ్,బత్తి శెట్టి, శ్రీను యాదవ్, జనార్ధన్ యాదవ్ ,శివయ్య, అర్జున్ బాబు,పరవాలచంద్ర, మునిరత్నం నాయుడు, రోశయ్య,శేఖర్ నాయుడు ,బత్తి నాయుడు ,డి మునిరత్నం నాయుడు ,ఎస్ ఎస్ చంద్ర ,కరుణాకర్ ,తంబా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

గోకులాపురం గ్రామం లో

# ఉరకలేసిన ఉత్సాహం.!

గ్రామానికి చేరుకున్న వందలాదిమందిగా యువకులు అల్లి అవతల నిలబడి జోరుగా వచ్చే కోడి గిత్తలను నివారించేందుకు పోటీపడ్డారు. పశువుల కొమ్ములకు తగిలించిన చెక్క పలకలను వస్త్ర సామాగ్రిని సొంతం చేసుకునేందుకు యువకులు పోటీపడ్డారు. పలకలను చేజిక్కించుకోవడంలో యువకుల మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది పశువులను నివారించే క్రమంలో యువకులు కింద పడి గాయపడ్డారు. అంతకుముందు సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఫ్లెక్సీ లకు ఊరు మెరివిని లాగా కోలాహలంగా నిర్వహించారు. ఇళ్లపైన.చెట్లు కొమ్మలపైన నిలబడి పశువుల పండుగ ను తిలకించారు. వారికి గ్రామస్తులు భోజనం, త్రాగునీరు ఎలాంటి ఇబ్బంది లేకుండా కల్పించారు. ఈ పండగ ప్రశాంత వాతావరణంలో జరగడంతో గోకులాపురం గ్రామం ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

మామిడి పంటకు సకాలంలో సస్యరక్షణ చర్యలతో

# పంట అధిక దిగుబడి!

పండు ఈగ పురుగులు ఆశించకుండా తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అలాగే ఆంత్రోక్నోస్ వంటి తెగుళ్ళు ఆశించకుండా ముందు జాగ్రత్తగా మామిడి రైతులు విడతల వారిగా పిచికారీ చే పురుగు మందులు గురించి క్లుప్తంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. ఉద్యాన అధికారి సాగారిక, ఉద్యాన సహాయకులు మురళీ కృష్ణ, రామచైతన్య వ్యవసాయ సలహామండలి సభ్యులు,మామిడి రైతులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళతాం

చేశారని అన్నారు. మొదటగా సీఐటీయూ కార్యాలయంలో వీఆర్ఏ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించి 26 వేల జీతం పెంచి తెలంగాణ మాదిరిగా పేస్కేల్ అమలు చేయాలని కోరారు. నామిని వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని తెలిపారు. ప్రకటించిన డీఏను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. వీఆర్వో, వాచ్మెన్, అటెండర్ ప్రమోషన్లలో 70శాతం పర్సంటేజ్ పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో వీఆర్ఏ లు లక్ష్మణ్, అఫ్జల్, వినాయకుడు, ఇర్ఫాన్, దామోదర్, మల్లికార్జున, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## దురాక్రమణకు గురైన రోడ్డు తొలగింపు

**పుంగనూరు, మేజర్ న్యూస్:**
పట్టణంలోని గోకుల్ థియేటర్ వీధి చివరి భాగంలో రోడ్డును ఆక్రమించి కొంతమంది అడ్డంగా గోడ కట్టేశారు. విషయం తెలుసుకున్న కమిషనర్ నరసింహ ప్రసాద్ బుధవారం రాత్రి స్వయంగా సిబ్బందిని పోలీసులను తీసుకెళ్లి దురాక్రములను తొలగించారు. రోడ్డు చివరి భాగంలో ఉన్న స్థల యజమానులు రోడ్డుకు అడ్డంగా సిమెంట్ ఇటుకలతో గోడ కట్టారు. దీనిపై ఆ ప్రాంత వాసులకు రాకపోకలకు ఇబ్బంది కలిగింది. అలాగే ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా ఇబ్బందులు ఇబ్బందికరం కావడంతో ప్రజలు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. రికార్డులను పరిశీలించి రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడును కమిషనర్ తొలగించారు. కమిషనర్ మాట్లాడుతూ అక్రమ కట్టడాలు దురాక్రమణలు చేస్తే సహించేది లేదన్నారు. ఇలాంటి వాటిపై పోలీసు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**పాకాల, మేజర్‌న్యూస్:**



పనపాకం, పాకాల స్టేషన్ల మధ్య 65 సంవత్సరాల పురుషుడు ట్రైన్ కిందపడి మరణించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. గుంతకల్, తిరుపతి ఎక్స్ ప్రెస్ ట్రైన్ కిందపడి మరణించాడు. ట్రైను దాటుతుండగా మరణించాడా లేక ట్రైన్ కిందపడి మరణించాడా అనేది తెలియాల్సి ఉంది అతని కుడి చేయి తెగిపోయింది. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలోరైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ విరూపాక్షి మారెమ్మకు అమావాస్య పూజలు



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని బస్టాండ్ వద్ద గల శ్రీ విరూపాక్షి మారెమ్మ ఆలయంలో గురువారం అమావాస్య పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు చేసి గుమ్మడికాయలు, పచ్చిమిరపకాయలు, నిమ్మకాయలు కట్టి దిష్టి, గ్రహదోష నివారణ పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి నేతి దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయం వారు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా వడ్డెర ఓబన్న జయంతోత్సవం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు వడ్డెర ఓబన్న జయంతోత్సవానికి పుంగనూరు నియోజక వర్గం చౌడేపల్లి మండలం,బోయకొండ ,ఆర్.ఆర్ కాలనీ నుండి ఆ సంస్థ గౌరవ అధ్యక్షులు రెడ్డెప్ప ఆద్వర్యంలో చిత్తూరు వడ్డెర సంఘం కార్యాలయం నందు జరిగిన జయంతోత్సవానికి దాదాపు ముప్పై మంది తరలి వెళ్ళారు. అక్కడ భారీ కేక్ కట్ చేసి వడ్డెర సంఘ ఓబన్న జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ కమిటీ సభ్యులు పెనుమూరు భాస్కర,మనోహర్, చిరంజీవి, కొలింపల్లి నరసింహులు,బోయకొండ సుదర్శన, వెంకట్రమణ, చిన్న రెడ్డెప్ప, ఆంజప్ప,తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల నిర్మూలన గురించి అవగాహన




**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఉన్న మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి పగడాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుప్రీం కోర్ట్, హైకోర్టు మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు పలమనేరు పట్టణంలో జవిలి వీధి నందు, బజారు నందు మొబైల్ షాపులను బేకరీలను, బట్టల షాపులను ,కిరాణా కొట్టులను మరియు జువెలరీ షాపులను తనిఖీ చేసి, బాల కార్మికుల నిర్మూలన గురించి అవగాహన కార్యక్రమం కల్పించారు. 2024 జనవరి 5 నుండి జనవరి 11 వరకు ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎల్ భాస్కర్, చంద్రశేఖర్, ఉపేంద్రయ్య ఆరిపుల్ల, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మధుబాబు, పోలీస్ సిబ్బంది మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రొంపిచెర్ల మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



మండల ఇన్ చార్జి వ్యవసాయాధికారిగా పులిచెర్ల ఏవో శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న ఏవో సుధారాణి మదనపల్లికి బదిలీ కావడంతో పులిచెర్లలో పనిచేస్తున్న ఏవో శ్రీనివాస్‌కు అదనపు బాధ్యతలు చేపట్టారు. మండలంలో వ్యవసాయ పంటల సాగు పై రైతులకు సూచనలు, సలహాలు ఇస్తామని తెలిపారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువల పాతర

**- మార్పు కావాలి కార్యక్రమంలో తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్**





**సత్యవేడు, మేజర్ న్యూస్:**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు పాతర వేయడంతో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టాయని తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ చింతామోహన్ ఆరోపించారు.గురువారం ఆయన సత్యవేడులో మార్పు కావాలి–కాంగ్రెస్ రావాలి కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ చింతామోహన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాలుగా విధ్వంసకర పాలన కొనసాగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం లేదన్నారు.తహసిల్దార్ కార్యాలయంలోనూ,జిల్లా కలెక్టరేట్లోనూ ఉండాల్సిన ఓటర్ల జాబితా పోలీస్ స్టేషన్లో ఉండడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.పేదల భూములు లాక్కోవడానికి ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ చట్టం పేదల పట్ల శాపంగా మారుతుంది అన్నారు.ఈ నేపథ్యంలోనే చీకటి చట్టాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి కొనసాగిస్తున్న ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు.వేతనాలు పెంచాలంటూ నెల రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు ఆందోళన చేపట్టగా అదే బాటలో సర్వ శిక్ష అభియాన్,మున్సిపల్ కార్మికులు తదితరులు ఉన్నారన్నారు.సొంత చెల్లెలే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని దిక్కరించి బయటికి వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.అసలైన రామరాజ్య పరిపాలన రాలేదన్నారు.చుక్కలనంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడం,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచడం,వ్యవసాయన్ని లాభసాటిగా తీర్చి దిద్దడం వంటివి అమలు అయినప్పుడే రామరాజ్య పాలనన్నారు.శ్రీసిటీలోనే వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలకు 20,000 రూపాయలు కనీస వేతనంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రత్యేక ఆర్థిక మండలి సంపదను అందరికీ పంచాల్సి ఉందన్నారు.ఇదే గాక స్థానికేతరులకు కాక ఇక్కడ చదువుకున్న స్థానికులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.అంతకుమునుపు కాంగ్రెస్ నాయకులతో కలిసి డాక్టర్ చింతామోహన్ సత్యవేడు పట్టణంలో ప్రజలకు మార్పు కావాలి–కాంగ్రెస్ రావాలి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తేజోవతి,ఎన్ఎస్యుఐ షేక్ జావేజ్,రాజేంద్ర నాయుడు,స్థానిక కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం, యుక్తి వర్షిని,సుప్రియ,బిందు,వనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి పతనం ప్రారంభమైంది

**- జగన్ వల్ల రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు**

**- చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుంది**

**- కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా**

**కుప్పం,మేజర్ న్యూస్:**

జగన్ మోహన్ రెడ్డి పతనం ప్రారంభమైంది.. రాష్ట్రానికి జగన్ వలన ఒరిగింది ఏమీ లేదని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా అన్నారు. కుప్పం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.ఒకవైపు మున్సిపల్ కార్మికులను మరోవైపు అంగన్వాడీ లను వేధిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు అన్ని వర్గాలకు అనేక హామీలు ఇచ్చి వాటిని ఏమాత్రం నెరవేర్చకుండా మాట తప్పిన నేతగా ఈ జగన్మోహన్ రెడ్డి మిగిలిపోయారన్నారు. ప్రస్తుతం అమరావతి రాజధాని నుంచి అన్ని విధ్వంసానికి గురి అయ్యాయని రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమవుతుందన్నారు. అందుకే రా కదలిరా సభలకు అనూహ్యస్పందన వస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఆయనకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. మినీ మేనిఫెస్టోలోని పథకాలపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వైసిపి పాలనలో బీసీలు హత్యలకు గురయ్యారని వేల మంది మీద అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. అందుకే టిడిపి అధికారంలోకి రాగానే బీసీల కోసం ప్రత్యేకంగా ఒక రక్షణ చట్టాన్ని తీసుకొస్తామన్నారు. మరోవైపు జగన్ పాలనలో రైతాంగం తీవ్ర అన్యాయానికి గురైందన్నారు. పంట వేసిన దగ్గర నుంచి అమ్ముకునే వరకు రైతులకు అన్నింట కష్టాలు ఎదురవుతున్న ఈ ప్రభుత్వం చూస్తూనే ఉండిపోయింది అని అన్నారు. అతివృష్టి అనావృష్టి వలన పంటలు నష్టపోతే కనీసం అడిగే దిక్కు కూడా లేకుండా పోయిందన్నారు.ఎన్నికల ముందు ధరల స్థిరీకరణ నిధులు విపత్తులో ఆదుకునేందుకు నిధులు కేటాయిస్తామని చెప్పిన ఈ జగన్ సర్కార్ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారిందన్నారు. ఏది ఏమైనా ఈ రాష్ట్ర ప్రజలు మొత్తం గమనిస్తున్నారని అందుకే చంద్రబాబు నాయుడు గారు ఏ కార్యక్రమం చేపట్టిన పెద్ద ఎత్తున తమ మద్దతు ప్రకటించి సభలను విజయవంతం చేస్తున్నారన్నారు. కచ్చితంగా రాబోయే 2024 ఎలక్షన్స్ లో వైసీపీ ఘోరంగా ఓడిపోతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జాకీర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు గోల్డ్ రమేష్, అస్మతుల్లా ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు నరేష్‌లు పాల్గొన్నారు.

# భవిష్యత్ గ్యారెంటీ పురోగతి సమిష్టి కృషితోనే సాధ్యం

**టిడిపి చెన్నై ఫోరం ఇంచార్జి చంద్రశేఖర్**

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:**



బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా పూర్తి చేయాలని టిడిపి చెన్నై ఫోరం ఇంచార్జ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు గురువారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం నందు క్లస్టర్ ఇంచార్జ్ ఇలం గోవన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే హేమలత ఇంచార్జి హెలెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ను సీఎం చేయడం కోసం మరో మూడు నెలలు ప్రతి కార్యకర్త, నాయకుడు అహర్నిశలు శ్రమించాల్సిన సమయం ఆసన్నమైందని వివరించారు. రోజుకు 50 ఏళ్లు చొప్పున సందర్శించి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ద్వారా ఆ కుటుంబానికి అందే ఆర్థిక సాయాన్ని వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీ నుండి ఎన్ని అవంతరాలు ఏర్పడిన ప్రతిఘటించి ఓటరుకు మనోధైర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రం ఆందోళన ఆంధ్రప్రదేశ్‌గా మారింది

**మాజీ మంత్రి చింతా మోహన్**

**పిచ్చాటూర్, మేజర్‌న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేతగాని పాలనతో ఆందోళన ల ఆంధ్ర ప్రదేశ్ గా మారిందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తెలిపారు గురువారం మండల కేంద్రమైన పిచ్చాటూరు పట్టణంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ చేపట్టపోయే కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కాంగ్రెస్ మధ్య పోటీ హెూరాహెూరీగా ఉంటుంది. అన్ని వర్గాలను నమ్మించి మోసం చేసిన అధికార వైసీపీ పార్టీ ఎన్నికల్లో నామమాత్రపు పోటీ మాత్రమే ఇస్తుందని అధిక సంఖ్యలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం ఖాయం అన్నారు. భూ చట్టంతో ప్రజ ల ఆస్తులు కొల్లగొట్టాలని చూస్తే తెలంగాణలో కేసీఆర్ కు పట్టిన గతే జగన్కు పడుతుందని ది మా వ్యక్తపరిచారు. వైయస్సార్ మరణాన్ని కూడా రాజకీయం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకుంటే అది మీకు కలగానే మిగులుతుంది అన్నారు. కోడి కత్తి, గొడ్డలిపోటు రాజకీయాలు చేయడం వైసీపీ పార్టీకే చెల్లిందన్నారు తల్లి చెల్లిని తరిమికొట్టి ప్రతిపక్షాల నాయకులపై బూతులు వల్లించే బూతు సామ్రాట్లకు జగన్ నుంచి అండ దండ కొండ లభించడం నిజం కదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్కు లభిస్తున్న అనూహ్య ప్రజాధరణ తో అధికారాన్ని సైతం చేపడతామని ది మా వ్యక్తపరిచారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలాజీ నాయుడు నాయకులు రామ్మూర్తి నాయుడు రాజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు

# బహుజన సమాజ్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**కుప్పం, మేజర్ న్యూస్:**



బహుజన సమాజ్ పార్టీ కుప్పం నియోజకవర్గం సమీక్షా సమావేశం గురువారం కుప్పం నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశానికి కుప్పం నియోజకవర్గ ఇన్చార్జి శివాడి గోవిందు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జోనల్ కో ఆర్డినేటర్లు పి, గుర్రప్ప (రిటైర్డ్ జడ్జి) ,టి, విజయ్ కుమార్ (జాయింట్ డైరెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ) చిత్తూరు జిల్లా అధ్యక్షులు పి.సురేంద్రబాబు హాజరయ్యారు.ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గంలో వుండే స్థానిక బిఎస్పీ నాయకులతో పాటు, దళిత బహుజన సంఘాలను, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి బహుజన కులాలన్నీ కూడా డా:బి, ఆర్,అంబేద్కర్ మనకు కల్పించిన రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని, అది మనం అధికారం సంపాదించడం ద్వారానే అది సాధ్యమౌతుంది అని బహుజన సమాజ్ పార్టీ ని అధికారంలోకి తేలడం ద్వారానే జరుగుతుంది అని తెలిపారు. కావున బహుజన సమాజ్ పార్టీని రాబోవు ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కుప్పం నియోజకవర్గం అధ్యక్షులు గణేష్ పిలుపునిచ్చారు.

**పిచ్చాటూరులో ఉయ్యాల ఊపి జోలపాటలతో**

# జగన్ను నిద్ర లేపుతున్న అంగన్వాడీలు

**పిచ్చాటూరు, మేజర్ న్యూస్:**



పిచ్చాటూర్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద 31వ రోజు గురువారం కూడా సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు వినూత్న రీతిలో ఉయ్యాల ప్రదర్శన నిర్వహించారు. సమ్మె శిబిరంలో ఉయ్యాల కట్టి ఆ ఊ యలకు సీఎం జగన్ పటాన్ని ఉంచి ఊయల ఊపుతూ మొద్దు నిద్రపోతున్న జగనన్న ఇప్పటికైనా లేసి మా జీతాలు పెంచన్న అంటూ జో లాలి పాటలతో అలరించారు. తాడేపల్లి కొంపలో మీరు మొద్దు నిద్ర పోతుంటే కరపత్రాల పంపిణీ జీత గాడు సజ్జల సచ్చు సలహాలతో చర్చలు విఫలమవుతున్నాయి. మీరు నిద్ర లేచి న్యాయం చేయనా అంటూ పాటలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా జోలాలి పాటలతో గీతాలను ఆలపింప చేశారు

# బీసీ అభ్యర్థిగా పోటీ చేస్తా : సిఆర్ రాజన్



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సి ఆర్ రాజన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బీసీ అభ్యర్థిగా తాను 2024 సార్వత్రిక ఎన్నికల లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సి ఆర్ రాజన్ తెలిపారు. గురువారం నగరంలోని స్థానిక విజయదుర్గ కళ్యాణమండపంలో సి ఆర్ రాజన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం ముఖ్య నాయకులు కార్యకర్తలు బీసీ నాయకులు, వన్నె కుల క్షత్రియ నేతలు అభిమానులు సి ఆర్ రాజన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఆర్ రాజన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో బీసీలకు ఏ నియోజకవర్గంలో నైనా అవకాశం కల్పిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఎక్కడైనా తాను పోటీ చేసే అవకాశం ఉన్నట్లు అన్నారు. అధికార పార్టీ అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారం చేపడితే తప్ప రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొనే అవకాశం లేదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకం చేస్తానని తెలిపారు.

## జిల్లా టీడీపీ కార్యాలయంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



జిల్లా టీడీపీ కార్యాలయంలో వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** జిల్లా వడ్డెరసాధికారి కమిటీ ఆధ్వర్యంలో చిత్తూరు టీడీపీ కార్యాలయం నందు స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గౌరవ మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు దొరబాబు, రాష్ట్ర కార్యదర్శి వి.సురేంద్ర కుమార్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మొదలియార్ సాధికార కమిటీ అధ్యక్షులు సీఎం టీ త్యాగరాజ, జిల్లా మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్, వడ్డెర సంఘ నాయకులు పూతలపట్టు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్, చిత్తూరు వడ్డెర సంఘ అధ్యక్షులు రవీంద్ర రాజు, నాయకులు శశికర్ బాబు, దేవరాజు నాయుడు రఘు, సురేష్, చల్లా, ప్రవీణ్, గురువేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి వికలాంగ కార్యకర్తకు జిజెయం ఆర్థిక సాయం



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక కొంగారెడ్డి పల్లి నందు గల తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త వికలాంగుడు శంకరయ్య గురువారం నగరం లోని స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ నందుగల జి జె ఎం ఛారిటబుల్ ట్రస్ట్ నందు ఆ సంస్థ చైర్మన్,తెలుదేశం పార్టీ సీనియర్ నాయకులు గురజాల జగన్ మోహన్ను కలిసి ఆర్థిక సాయం అందించవలసిందిగా అభ్యర్థించారు. స్పందించిన జి జె ఎం టిడిపి వికలాంగ కార్యకర్తకు ఇరవై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# రా కదలిరా మహా సభను జయప్రదం చేయండి

## - మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు




**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ఈనెల 19వ తారీఖున చిత్తూరు జిల్లా పరిధిలోని జీడీ నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో రెండు లక్షల మందితో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రా కదలిరా భారి బహిరంగ సభ ను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు తెలుగుదేశం జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నగరం లోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు ఇతర తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా తెలుగుదేశం పార్టీ తరపున పిలుపునిస్తున్నాము. ఈ బహిరంగ సభలో ఐదు సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం యొక్క అక్రమ అరాచక దౌర్జన్య దుర్మార్గపు పాలన గురించి అలాగే నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని మోసం చేయడం పైన, మహిళా అక్క చెల్లెమ్మలకు అంచలంచలుగా మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి నకిలీ కల్తీ మద్యం ఏరులై పారించి సాధారణ మధ్యతరగతి పేద కుటుంబాల లోని ఎంతోమంది మరణాలకు, లక్షల మంది అనారోగ్యాలకు కారణమైన జగన్మోహన్ రెడ్డి ధన దాహం పైన, నా బీసీలు, నా ఎస్సీలు, ఆ మైనార్టీ లోని కపట ప్రేమ చూపిస్తూ బీసీ కార్పొరేషన్ నిధులు రద్దుచేసి, బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి, దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రద్దుచేసి, మైనార్టీలకు దుల్హన్ పథకాలు రద్దుచేసిన విధానాలపైన, వ్యవసాయ రైతులకు వ్యవసాయ భూములు ల్యాండ్ టైటిల్ యాక్ట్ అని రహస్య జీవో తెచ్చి రైతులకున్న భూ రికార్డు హక్కులను కాలరాస్తూ సమస్యలు సృష్టిస్తూ , గ్రామాలలో భూ వివాదాలకు తెరలేపిన విధానాలపైన, ప్రజల సంపద అయిన ఇసుక, మైనింగ్ దోపిడీ చేసే జగన్మోహన్ రెడ్డి అనుచరులు, దోపిడీదారుల యొక్క మాఫియా పైన, జగన్మోహన్ రెడ్డి యొక్క వికృత పరిపాలన అక్కసు పరిపాలనతో భాగంగా ఆంధ్రుల యొక్క గౌరవాన్ని ఆంధ్రప్రదేశ్ పరువు ప్రతిష్టలను తుంగలో తొక్కి రాష్ట్ర రాజధాని అమరావతిని నాశనం చేసిన విధానాల పైన, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని తన కక్ష సాధింపు అసమర్థత పాలన వల్ల రాష్ట్ర రైతులకు శాపంగా మారిన విధానాన్ని, వెరసి ఈ ఆంధ్రప్రదేశ్ని అప్పులు పాలు చేసి రాష్ట్ర ప్రజల పైన అప్పుల భారం మోపిన విధానాల పైన ఈ యొక్క బహిరంగ సభలో వివరించి ప్రజలను చైతన్య పరచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడానికి అందరితో కలిసి ముందుకు వెళ్ళడానికి ఈ యొక్క బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. కావున పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు, మహిళలు, విద్యావంతులు, ప్రజా సంఘాలు, రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ కోదండ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ, చిత్తూరు రూరల్ మండలాధ్యక్షుడు శశికర్ బాబు, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డారులను ఎస్సీ ఎస్టీ జాబితాలో చేర్చాలి

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు రవీంద్ర రాజు డిమాండ్



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** వడ్డారులనుఎస్సీ ఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు రవీంద్ర రాజు ప్రభుత్వాన్ని కోరారు.గురువారం స్థానిక విగ్రహం ఎదుట స్వతంత్ర సమరయోధుడు, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వడ్డెర ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించాలని అఖిలభారత వడ్డెర సంఘం డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా 217 వడ్డెర ఓవన జయంతిని జిల్లాలోని వడ్డెర్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వడ్డెర ఓబన్న చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు రవీంద్రబాబు, రామచంద్రయ్య, గుడిపాలహరి, దేవరాజులు తదితరులు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సమకా లకుడుగా ఉంటూ బ్రిటిష్ ప్రభుత్వం పైన పోరాటం చేసిన ధైర్య సాలి వడ్డెర ఓబన్న అన్నారు. స్వతంత్రం కోసం పోరాడిన వాళ్లలో ఓబన్న ఒక్కరు అధిక జనాభా కలిగిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలన్నారు. వడ్డెర దైవం ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించాలని వడ్డెర సమస్యలను పరిష్కరించి జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, వండర్ల కులాన్ని ఎస్సీ ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన చిత్తూరులో వడ్డెర్లకు భవన నిర్మాణం ఏర్పాటు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర ఫెడరేషన్ డైరెక్టర్ పద్మ ప్రియ, నాయకులు మురుగయ్య, కోశాధికారి ఆర్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, ధరణి ప్రకాష్, ముని రాజులు, స్వతంత్ర బాబు, భాస్కర్ యువత అధ్యక్షులు కార్యదర్శులు వై. హరిబాబు, రుద్రయ్య, మునీదు మిట్టా చిరంజీవి, ప్రియ, వల్లెమ్మ, శాంతమ్మ, నంజుండప్ప, మణికంఠ, దొరబాబు, సతీష్ పలువురు వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు సంక్రాంతి సంబరాలను జయప్రదం చేయండి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవం కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో నిర్వహించే సంక్రాంతి సంబరాలను జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్లో ఉత్సవ కమిటీ ప్రతినిధులు సంక్రాంతి సంబరాల ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గామీణ ఆటపాటలను, వేషధారణలను సంరక్షించి భావితరాలకు అందించాలనే సంకల్పంతో ప్రతి ఏటా కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భోగి మంటలు, సంక్రాంతి ఉట్టిపడేలా సంబరాలతో పాటు పిల్లలకు గాలిపటాల పోటీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కరాటే శ్రీనివాస్, విజయకుమార్, గుండాల గోపినాథ్ రెడ్డి, నవీన్, వెంకటేష్, అజయ్ కుమార్, చంద్రశేఖర్, ఆనంద్, గోపి, ప్రసాద్, నవీన్ రాయల్, సుమన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జన్మదిన వేడుకలు



**పెనుమూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పెనుమూరులోని వడ్డెర సంఘ నాయకులు వడ్డే ఓబెన్ జన్మదిన వేడుకలను పెనుమూరు మండల వడ్డెర సంఘ అధ్యక్షుడు పురుషోత్తం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు రేనాటి వీరుడు వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి, పాలాభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘ అధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డె ఓబన్న చిరస్మణీయుడని అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన యోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు.స్వతంత్ర పోరాటంలో రేనాటి ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి అంగరక్షకుడుగా, సైన్యాధ్యక్షుడుగా ఓబన్న వీరోచిత పోరాటం చేశాడని, ఆయన సేవలు ఎనలేనివని అన్నారు.వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తితో వడ్డెర్లు ఐక్యమత్యంగా ఉండాలన్నారు. అనంతరం జిల్లా గౌరవ సలహాదారులు దేవళ్ల భాస్కర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న వంటి ధీర వీరులను అందించిన సంచార జాతి వడ్డెర్లమైన మనం ఈ పాత్రకు జరిగిన అన్యాయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుని ప్రతి సంవత్సరం జనవరి 11వ తేదీన వడ్డె ఓబన్న జయంతిని జరుపుకోవాలని నిర్ణయించుకున్నాము. అలా చేయడం ద్వారా మనం కేవలం సంచార తెగల అహంకారాన్ని మాత్రమే కాకుండా, భారతదేశ దేశభక్తి చరిత్రలో సముచిత ఖ్యాతిని పొందని భారతదేశంలోని బహుజనులందరికీ గర్వకారణం. వడ్డె ఓబన్న గారి జన్మదిన వేడుకలలో అందరూ పాల్గొని భారత స్వాతంత్ర్య సమరానికి ఆయన శౌర్యాన్ని, దోహదపట్లని ప్రచారం చేయవలసిందిగా ప్రతి ఒక్కరు ఐక్యమతంగా కలిసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోహర్, జిల్లా అధ్యక్షుడు డివియస్ మణి,జిల్లా గౌరవాధ్యక్షుడు బోయకొండ రెడ్డెప్ప,వడ్డెర సంఘం నాయకులువెంకటరమణ,జెరిపేటిగురప్ప,చంద్రగిరి చక్రవర్తి, చిరంజీవి,వెంకటేష్,కావేటిరంగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ రోజు ప్రజా చైతన్య యాత్ర




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
ఆమ్ ఆద్మీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాన్యుడు శంఖారావం ప్రజా చైతన్య యాత్ర 15 రోజులకు చేరుకుంది. ఇందులో భాగంగా గురువారం నగర పరిధిలోని 14వ వార్డులో బైరేగిపట్టెడ మెయిన్ రోడ్డు, ఎంజీఎం స్కూల్ రోడ్డు తదితర ప్రాంతాలలో చిరు వ్యాపారులను ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు కోఆర్డినేటర్ నీరు గట్టు నరేష్ పాల్గొని చిరు వ్యాపారులతో ఆత్మీయంగా పలకరించి వారికి పార్టీ సిద్ధాంతాలను తెలియజేసి కరపత్రాలు పంచుతూ సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులకు ఆమ్ ఆద్మీ పార్టీ చేయూతనిస్తుందన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో చేస్తున్న అభివృద్ధి చేస్తూ ఆదర్శ పాలన అందిస్తున్నారని తెలిపారు. అదే తరహాలో ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధితోపాటు ఆదర్శ పాలన చేయుటకు ప్రజలందరు జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో చీపురు గుర్తుకు ఓటు వేసి విద్యావంతులను చట్టసభలకు పంపాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆప్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి నీలా విజయభాస్కర్, అహ్మద్, అంజి, మనోజ్ మోహన్ పాల్గొన్నారు.

## నేషనల్ యూత్ ఫెస్టివల్ కు మహిళా వర్సిటీ విద్యార్థిలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
ఆంధ్ర యూనివర్సిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నం వేదికగా నిర్వహించిన 37వ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ యువజన ఉత్సవాల్లో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విద్యార్థినులు ప్రతిభ కనబరచి నేషనల్ యూత్ ఫెస్టివల్ కు ఎంపికయ్యారని వర్సిటీ ఉపకులపతి ఆచార్య భారతి తెలిపారు. ఈ ఉత్సవాలలో 6 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులను కైవసం చేసుకున్నారన్నారని కల్చరల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శైలేశ్వరి తెలిపారు. నేషనల్ యూత్ ఫెస్టివల్ కు అర్హత సాధించిన విద్యార్థులను మహిళా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని అభినందించారు.

## ప్రతి ఇంటికి కుల గణన సర్వే చేపట్టాలి



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
నగర పరిధిలో ప్రతి ఇంటికి కుల గణన, వారి స్థితిగతుల వివరాలు నమోదు చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అధికారులు నిర్ణయించారు. కచ్చపి ఆడిటోరియంలో గురువారం కుల గణన సర్వేపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వార్డు అడ్మిన్ సెక్రటరీలు, సెక్టోరల్ ఆఫీసర్లు, కలెక్టర్ కార్యాలయం అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని చర్చించారు. ఈ నెల 19 నుండి 28వ తేది వరకు ప్రతి ఇంటికి సచివాలయ వాలంటీర్ల సహకారంతో సచివాలయ కార్యదర్శులు వెళ్లి, వారి కుల గణన గురించి, వారి స్థితిగతులు, ప్రభుత్వం నుండి ఏమైనా లబ్ధిపొందుతున్నారా, ఏవైనా పథకాలకి అర్హులా అనే వివరాలను పూర్తిగా సేకరించాలని స్పష్టం చేశారు. కుల గణన సర్వే ఏ విధంగా నిర్వహించాలనే విషయంపై అధికారులు వివరించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ పి.రవి, మేనేజర్ చిట్టిబాబు, సోషల్ వెల్ఫేర్ డిడి, బిసి కార్పొరేషన్ డిడి, కలెక్టర్ కార్యాలయం సి.పి.ఓ పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన నిరంతరం వైద్య విద్య



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
ఎస్వీ వైద్య కళాశాల, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం, తమిళనాడు సీ.ఎం.సీ వేలూరు వైద్య కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు మూడు రోజులు పాటు నిర్వహించిన నిరంతర వైద్య విద్య గురువారం ఘనంగా ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమంలో 30 మంది వైద్య అధ్యాపకులకు వైద్య విద్య భోధనలో నూతన పద్ధతుల గురించి పూర్తి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు వైద్య విద్య ప్రిన్సిపాల్ డా. పి.ఏ.చంద్ర శేఖరన్ హాజరై మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు వైద్య అధ్యాపకులకు నేషనల్ మెడికల్ కమిషన్ వారి ఆదేశాల మేరకు డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వారి సూచనలతో నిర్వహిస్తున్నామని, ఇందులో వైద్య విద్య బోధనలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలు గురించి వారికి, ఈ నూతన వైద్య విద్య బోధనా పద్ధతులు గురించి విద్యార్థులకు అధ్యాపకులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ మూడు రోజులు అందరూ బాగా శిక్షణ నిపుణుల ద్వారా అన్ని మెలకువలను తెలియజేశారన్నారు. అలాగే చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు వలన క్లినికల్ నాన్ క్లినికల్ విభాగాల్లో వైద్య విద్యను అభ్యసిస్తున్న వైద్య విద్యార్థులకు అధునాతన పద్ధతుల్లో పేదవారికి వైద్యం ఎలా అందించాలో అనే అంశంపై చర్చించి టెక్నికల్ శిక్షణ, శిక్షణ నిపుణుల ద్వారా తెలియజేశామన్నారు. దీనివలన పేద రోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించడంలో మెలకువలను తెలుసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా యూజీ, పిజీ వైద్య విద్యార్థులకు వైద్య విద్య ను అందించేటప్పుడు వారికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు వలన మెరుగైన వైద్య విద్యను అందించవచ్చున్నారు. అకాడమిక్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కిరీటి, మాట్లాడుతూ సిఎంసి వేలూరు నుండి విచ్చేసిన డాక్టర్ ప్రకాష్, నేషనల్ మెడికల్ కమిషన్, న్యూఢిల్లీ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. ఈ శిక్షణ శిబిరంలో చాలా సందేహాలను అడిగి నివృత్తించుకున్నారని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డాక్టర్ సునీత వైస్ ప్రిన్సిపాల్, (అకాడమిక్) వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు (అడ్మిన్), డాక్టర్ మాధవి లత బయో కెమిస్ట్రీ విభాగాధిపతి, డా. డి.సత్యనారాయణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ రీసెర్చ్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ హరిబాబు, డాక్టర్ పాహీం, మధు, వైద్యులు వైద్య అధ్యాపకులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ పత్రాలపై అభినయ్ సాక్షి సంతకాలు

**- లబ్ధిదారులకు మూల పత్రాలు అందజేత**




**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
40 ఏళ్లుగా నిషేధంలో ఉన్న 110 ఎకరాలకు సంబంధించిన భూములను 22(ఏ) జాబితా నుంచి తొలగించి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చొరవతో తిరుపతిలోని 7,500 కుటుంబాలకు లబ్ధి చేకూరింది. ఇందులో భాగంగా నగర పరిధిలోని పలు ప్రాంతాలలో నిషేధిత ను తొలగించి రిజిస్ట్రేషన్ పత్రాలపై డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి గురువారం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పత్రాలు పై సాక్షి సంతకం చేసి లబ్ధిదారులకు మూల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ నగర అభివృద్ధి తో పాటు తిరుపతి ప్రజలకు ఇచ్చిన మాటను ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నిలబెట్టుకున్నారన్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం 33వ వార్డులోని 9/2 సచివాలయం పరిధిలోని లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ కొరకు రావడంతో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఉండేందుకు పత్రాల్లో సాక్షి సంతకం చేసి అందజేశారు. ఇందులో కార్పొరేటర్లు మునిరామి రెడ్డి, అనీష్ రాయల్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

**జీ తెలుగులో 14,15 తేదీలలో**

# పండుగల జోరు.. సందడి షూరూ

**తిరుపతి, మేజర్ న్యూస్:**
జీ తెలుగు టెలివిజన్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 14 15 తేదీలలో ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులను సందడి ఉన్నట్లు ఆ కంపెనీ ప్రతినిధి ప్రసాద్ మీడియాకు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జీ తెలుగు టెలివిజన్ లో సాయంత్రం 6 గంటలకు పండుగంటే ఇట్టే ఉండాలా.. కార్యక్రమం ప్రసారం కానున్నదని, యాంకర్లుగా రవి వర్షిని ప్రముఖ నటుడు రాజశేఖర్ ఆయన సతీమణి జీవిత సందడి చేయనున్నన్నట్లు పేర్కొన్నారు. ఈ వేదుక అద్యంతం వినోదం నవ్వులు ఉత్సాహంతో కొలాహలంగా కొనసాగుతుందని తెలిపారు.అలాగే 15వ తేదీన బావ మరదళ్ల సరదా సంక్రాంతి కార్యక్రమాన్ని 10 గంటలకు ప్రసారం చేయనున్నట్లు పేర్కొన్నారు.ఫన్ స్టాక్టిక్ అవార్డుల ప్రకటనతో మరింత సందడి నెలకొన్న ఉంటుందని, చమత్కారంగా వినోదకంగా ఉండే ఫెంటాస్టిక్ అవార్డ్స్ లో టీవీ సెలబ్రిటీలు అత్యంత ఉత్తేజ కరమైన ఫన్నీ అవార్డులను తీసుకోవడానికి పోటీపడతారన్నారు వీటిని అత్యంత ఆశ భరితమైన రీతిలో ఎప్పటికీ గుర్తుండేలా ప్రసారం చేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 500 రకాల ఆహార పదార్థాలతో తయారు చేసిన అది పెద్ద తాళిని తయారు చేసి రకరకాల ప్రాంతాలకు చెందిన స్వీట్లు పిండి వంటలు పచ్చళ్ళు కూరలు ఇలా 500 రకాల వైవిధ్యమైన ఆహార పదార్థాలను ప్రత్యేక పాకశాస్త్ర నిపుణులతో చేయించి నోరూరించే అతి పెద్ద తాళిని వడ్డించి సంక్రాంతి పండుగ విశిష్టతను చాటనున్నట్లు ప్రసాద్ పేర్కొన్నారు. జీ తెలుగులో ప్రసారమయ్యే ఈ కార్యక్రమాలను ఎవరు మిస్ కాకుండా చూసి ఆనందించాలని ఆయన కోరారు.

**బోధనలో అలసత్వం వహిస్తే**

# ఉపేక్షించేది లేదు : విసి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**
విద్యార్థులకు విద్యాబోధనలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎస్వీ యూనివర్సిటీ విసి వి శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాలను ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీకి వెళ్లారు. ఆ సమయంలో శాఖలో కొందరు ఆచార్యులు లేకపోవడం గమనించారు. తరగతి గదులను కూడా పరిశీలించారు. శాఖాధిపతులు కూడా ఆసమయానికి లేక పోవడంతో సంబంధిత శాఖాధిపతులు నుండి వివరణ కోరుతూ లేఖలు పంపించారు. విద్యా బోధనలో అలసత్వం వహిస్తే సహించబోనన్నారు. దీనిపై ఈనెల 12 లోపు సంబంధిత శాఖధిపతులు వివరణ ఇవ్వాలని రిజిస్ట్రర్ కు ఉత్తర్వులు జారీ చేస్తూ ఆదేశించారు.

# తుమ్మలగుంటలో మహిళలకు ముగ్గుల పోటీలు

**- విజేతలకు బహుమతులు పంపిణీ చేయనున్న చెవిరెడ్డి లక్ష్మీ..**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:**
సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నారు. ఈనెల 13వ తేదీ శనివారం మధ్యాహ్నం 2గంటల నుంచి ఆలయం ముందు ముగ్గుల పోటీల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. ముగ్గుల పోటీలలో విజేతలకు నిలిచిన మహిళలకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేతులు మీదుగా బహుమతులను పంపిణీ చేయనున్నారు. ఆసక్తి గల మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.

# అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం కళ్లు తెరవాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలపై కళ్ళు తెరవాలని సిఐటియు, ఏఐటీయూసీ, సమరశీల, ఐఎఫ్టియు యూనియన్ నాయకులు వెంకటరత్న, శాంతి, రాధా, చిలకమ్మా, భారతి, లక్ష్మి, పేర్కొన్నారు. 31 రోజుల్లో భాగంగా గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు సమ్మెను కొనసాగించారు. సమ్మెకు ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు సురేంద్రన్, జాతీయ మానవ హక్కుల జిల్లా నాయకులు డివి మునిరత్నం పాల్గొని ప్రసంగించారు. వెంకటరత్న, ప్రభావతి ,మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు పర్యాయాలు యూనియన్ నాయకులతో చర్చలు జరిపినా ఫలితం లేదని, అసహనం వ్యక్తం చేశారు. శాంతి, రాధా, భారతి, చిలకమ్మా, గిరిధర్ గుప్తా, ఇర్షాద్ మాట్లాడుతూ ఒకపక్క కడుపు మంటతో అంగన్వాడీలు హక్కులు కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మాత్రం భయభ్రాంతులకు గురి చేసే



షోకాజ్ నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. బ్రతుకులు మారతాయని ఓట్లేసి గెలిపించిన పాలకులే సమస్యలు పరిష్కరించకపోతే ఆఖరకు న్యాయస్థానాల ద్వారా అయినా మా హక్కులను పరిష్కరించుకుంటామని తేల్చి చెప్పారు. అంగన్వాడీలు ఇప్పటివరకు అడిగిన డిమాండ్లు న్యాయమైనవేనని నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు అంగన్వాడీలకు ఎక్కడ సరిపోతాయని ప్రభుత్వాన్ని నిలదీశారు. వేలాయుధం, మనీ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు యూనియన్ల అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక 2024క్యాలెండరు ఆవిష్కరించిన ఎంపీపీ లతా బాలాజీ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, ఎంపీడీవో మోహన్ మురళి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వంకు,ప్రజలకు వారధిగా ఉంటూ,రాజకీయాలకు అతీతంగా,నిత్యం,జనం కోసమే పాటు పడే పత్రిక"సూర్య దిన పత్రిక"అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, అమ్మపల్లి సర్పంచి భారతి ధన శేఖర్ రాజు, వాలంటీర్లు కార్యాలయ సిబ్బంది, సూర్య రిపోర్టర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువత నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి-ప్రిన్సిపాల్




**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** యువత కళాశాలలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని వెదురుకుప్పం వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద కోరారు. గురువారం కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువతరం దేశ భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె అన్నారు. యువతకు జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, వ్యక్తిగత అభివృద్ధిపై పలువురు అవగాహన కల్పించే విధంగా ఉపన్యాసాలు కొనసాగించారు. అనంతరం సాంస్కృతి క కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మంగళ గౌరీ, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జయహెూ బీసీల ర్యాలీ సమావేశం జయప్రదం చేయండి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ స్థాయిలో జరిగే బీసీల ర్యాలీ జయప్రదం బీసీ నాయకుడు రవి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ సూచనలమేరకు శుక్రవారం 2:30 గంటలకు గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో టానా నుండి గంగాధర నెల్లూరు వరకు జయహెూ బి.సి.ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలో గల రాజారత్నం బిల్డింగ్ నందు గంగాధర నెల్లూరు మండల జయహెూ బీసీల సంఘ సమావేశం జరుగును. కావున గంగాధర నెల్లూరు మండలం మరియు ఆరు మండలాల ముఖ్య నాయకులు ,ఆరు మండలాల బీసీల సంఘ అధ్యక్షులు మరియు బి.సి.సాధికార సమితి అధ్యక్షులు సభ్యులు మరియు రాష్ట్ర ,జిల్లా, నియోజక వర్గ,మండలం,క్లస్టర్ ఇంఛార్జిలు,యూనిట్ ఇంచార్జిలు,బూత్ కన్వీనర్లు,సెక్షన్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అందరూ హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరడమైనది.

## రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యల పరిష్కరించండి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గత నెల రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం దారుణమని యూనియన్ నాయకులు మమత అన్నారు. కార్వేటినగరం మండల కార్యాలయ కొనసాగుతున్న అంగనవాడీల నిరవధిక సమ్మెలో భాగంగా తల్లులతో పిల్లలు పాల్గొన్నారు. పండుగ సెలవులు పిల్లలకు ప్రకటించిన తల్లుల ఉద్యమంలో పాలుపంచుకుంటున్న చిన్నారులు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల జతభత్యాలు 250 రూపాయల నుంచి ప్రస్తుత ప్రభుత్వంలో 11500 రూపాయలు వరకు అంగన్వాడీ ఉద్యోగుల పోరాటాలతోనే సాధించుకున్నామని ఎవరూ పిలిచి జీతాలు పెంచి ఇవ్వలేదని ఇకపై కూడా ఉద్యమాలతోనే సాధించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మమత, రాణి, మంజుల, భాను, వల్లి ,చెంచులక్ష్మి, ఉమా, లక్ష్మీనరసమ్మ మరియు అంగన్వాడి ఉద్యోగులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ శుభపరిణామం




సూర్య దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, తహసిల్దారు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** సూర్య దినపత్రిక 2024 క్యాలెండర్ను వెదురుకుప్పం ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, తహసిల్దారు లక్ష్మీనారాయణ లు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక నూతన ఒరవడు లతో ప్రజల పక్షాన నిలబడి, బడుగు బలహీన వర్గాల ఉన్నతికి ఎంతో కృషి చేయడం హర్షింపదగ్గ విషయమన్నారు. సూర్య దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని వారు కోరారు. సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం శుభ పరిణామం వారు అన్నారు.క్యాలెండర్ ఆవిష్కరణలో ఈవోపీఆర్డి పురుషోత్తం, ఏవో హరిబాబు, ఉప తాసిల్దారులు జయంత్ కుమార్, కోమల, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, కొమరగుంట డిడిఓ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ పన్నూరు రవి, పుల్లూరు రఘునాథ్ రెడ్డిలు ఉన్నారు

## పెయ్య దూడల ఉత్పత్తి పథకము

**- సెక్సస్,స్టాండెడ్,సెమెన్ పథకంపై పర్యవేక్షణ**



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న కొండామర్రి, చిట్రెడ్డిపల్లి, పొదలపల్లి గ్రామాలలో జిల్లా,పశుగాణాభివృద్ధి సంఘం పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైక్టక్టర్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, డాక్టర్. చిరంజీవి,ప్రాంతీయ వైద్యశాల పుంగనూరు,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మనోహర్‌లు క్షేత్రస్థాయి పెయ్యదూడల పథకం సెక్సిడ్,స్టాండర్డ్,సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ సుమారు 17 పశువులకు గర్భధారణ పరీక్షలు నిర్వహించి,ఈ పథకం ద్వారా జన్మించిన 5 లేగ పెయ్యదూడలను సందర్శించి,పాడిరైతులకు ఉచితంగా మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పశుపోషకాలకు 1350 రూపాయలు విలువ చేసే సెక్సడ్ స్టాండర్డ్ సెమెన్ సబ్సిడీ పై రైతుకు 500రూపాయలకే సరఫరా ప్రభుత్వం చేస్తుందని కనుక దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనిద్వారా 99 శాతం పెయ్యదూడలే పుడతాయని ఆయన తెల్పారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డ్క్టర్ పవన్ కుమార్, రెడ్డిప్రసాద్, పాడి రైతులు పాల్గొన్నారు.

## ప్రజల్లో నూతన క్రాంతి కోసమే సంక్రాంతి



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** ప్రజల్లో నూతన క్రాంతి, నూతన ఆనందత్సోవాలను కోసమే సంక్రాంతి పండుగని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ముందస్తు సంక్రాంతి పండుగను చేసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో ముందుగా భోగి మంటులు వేశాఉ. అనంతరం విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, కళాశాల ఆవరణంలో ముగ్గులు వేసి, పొంగళ్లు పెట్టి సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి రోజున సూర్య భగవానుడు మకరరాశి నందు ప్రవేశిస్తాడని, అందువల్ల మకర సంక్రమణం జరుగుతుందని, దానికి మకర సంక్రాంతి అని పండుగ గురించి విద్యార్థుకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాల సుబ్రమణ్యం ఆచారి, సీఎన్ లత, సుబ్బారావు, బాబు, కార్తీక్, రాజశేఖర్, భార్గవి, విశ్వనాథం, సిబ్బంది రవి, అశ్విని, తేజోవతి, అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా బాబు అన్నారు. 8 వరోజు పుంగనూరు మండలంలో గురువారం ఆరడిగుంట పంచాయితీ నందు పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ చల్లాబాబుతో ఇంటి ఇంటికి పర్యటిస్తున్న జనసేన జిల్లా కార్యదర్శి పగడాల రమణ రూరల్ అధ్యక్షులు విరూపాక్షి,జనసేన పుంగనూరు టౌన్ ప్రెసిడెంట్ నరేష్ రాయల్, జిల్లా పోగ్రామ్స్ సెక్రటరీ చైతన్య రాయల్, ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, బాలాజీ నాయక్, మురళి రాయల్, టీవీ రమణ, నాగ తేజ, పురుషోత్తం, రమేష్‌లు పాల్గొన్నారు.



## జగనన్న తోడే మహిళలకు అసరా



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంతోనే మహిళా సాధికారత చేకూరిందని మండల వైకాపా అధ్యక్షులు అంజిబాబు అన్నారు. మంగళవారం మండలం లోని కాగతి, దిగువపల్లి గ్రామ పంచాయతీలలోని డ్వాక్రా మహిళలతో వై యస్ ఆర్ ఆసరా ప్రి లాంచింగ్ కార్యక్రమం స్థానిక ఎంపీపీ, వైస్ ఎంపీపీలు గాజుల రమూర్తి ,నరసింహ యాదవ్,సుధాకర్ రెడ్డి ల తో కలసి నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలుతో పాటు మండలం లో మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , మరియు పార్లమెంటు సభ్యులు మిదున్ రెడ్డి ఆశీస్సు లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినది అన్నారు. రానున్న ఎన్నికలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మిదున్ ను ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు ,సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ,సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్,సర్పంచులు, ఎంపీటీసీలు సావిత్రి,రఘు రామిరెడ్డి, అనూరాధ, హైమవతి, శ్రీరాములు,మునెమ్మ, వైకాపా ఎస్సీ అధ్యక్షుడు వి. గోవిందయ్య నాయకులు రవికుమార్ రెడ్డి,బాబురెడ్డి,మల్లీశ్వర్ రెడ్డి, ఏ పి యమ్ సర్వోత్తం రెడ్డి, సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని సేవలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రఆర్టీసీ చైర్మెన్



**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మెన్ మల్లికార్జున రెడ్డి, గాగురువారం సాయంత్రం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ సూపర్ డెంట్, కోదండపాణి, అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.అనంతరం వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెదపండితులచే అశ్వరచన చేసిన అనంతరం వారికి ఆలయ సూపర్ డెంట్ చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు.శేషవస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో , టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్, చిత్తూరు ఆర్టీసీ అధికార్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం వినాయకునికి రూ: 11,11,111 లక్ష విరాళం

**ఐరాల, (మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ కి 5,0వేలు రూపాయాలు, గోసంరక్షణ ట్రస్ట్ కు5,11,111 రూపాయలు మొత్తం 11,11,111 రూపాయలు ను హైదరాబాద్ కు చెందిన యం.మురళి కృష్ణ ,కుటుంబ సమేతంగా కలిసి ఆదివారం విరాళంగా ఆలయ సూపర్ డెంట్ వాసు ,కోదండపాణి చేతులుమీదగా చెక్కు రూపంలో అందజేశారు. ఈ విరాళా దాతలకు. ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# హనుమజ్జయంతి వేడుకలలో పాల్గొన్న ఆర్.కె రోజా

### సత్రవాడలోని పురాతన శ్రీ కరి వరదరాజస్వామి ఆలయంలో శ్రీ వీరాంజనేయ స్వామి సేవలో రోజా




**నగరి, మేజర్ న్యూస్**

నగరి మున్సిపాలిటీ సత్రవాడ నందు హనుమజ్జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారి శ్రీ శ్రీ కరివరదరాజ స్వామి వారి ఆలయము నందు వెలసివున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలో విశేషంగా జరిగిన స్వామివారి జయంతి వేడుకలలో మంత్రి రోజ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని ఉత్సవ సేవలో పాలుపంచుకొన్నారు.అనంతరం ఆలయ పండితులు శ్రీ వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమా నిర్వహించి అనంతరం స్వామివారికి విశేషంగా అలంకారం చేసి పూజా కార్యక్రమం అనంతరం స్వామివారిని సాయంత్రం మాడ వీధి ఊరేగింపుల్లో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి, రాష్ట్రంలో ప్రజలందరూ ఐక్యంగా ప్రతి ఒక్కరు ఆరోగ్య ఐశ్వర్యాలతో ఎల్లప్పుడూ సుఖ సంతోషంగా ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజల సంక్షేమము అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిగా,నగరిలో మూడోసారి నన్ను ఎమ్మెల్యేగా మళ్లీ ప్రజలు ఆశీర్వాదము మరియు దేవుడు ఆశీస్సులతో గెలవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో స్వామివారి ఆలయ పాలకమండ సభ్యులు మరియు వేద పండితులు వేదమంత్రాలతో మంత్రిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఏఈఓ, ఆలయ పాలక మండల సభ్యులు, నిర్వాహకులు,సత్రవాడ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల స్ఫూర్తి అభినందనీయం-ఎంపీడీవో



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల ఆసక్తిని చూపించడం అభినందనీయమని వెదురుకుప్పం ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ అన్నారు. గురువారం వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రెండవ రోజు ఆడుదాం ఆంధ్ర పోటీలు జరిగాయి. విజేతలను ఎంపీడీవో అభినందించారు. బ్యాడ్మింటన్ పోటీల్లో పురుషులు, మహిళలు విభాగంలో 13 జట్లు తలపడగా పచ్చికాపలం మరియు బ్రాహ్మణపల్లి జట్లు ఘన విజయం సాధించాయన్నారు. అదేవిధంగా వాలీబాల్ పోటీల్లో పది జట్లు తెలపడగా దేవర గుడిపల్లి జట్టు విజయం సాధించిందన్నారు. కబడ్డీ పోటీల్లో పురుషుల విభాగంలో 11 జట్లు, మహిళల విభాగంలో 9 జట్లు తలపడగా పురుషుల విభాగంలో బ్రాహ్మణపల్లి, మహిళల విభాగంలో తిరుమలేపల్లి జట్లు విజయం సాధించాయన్నారు. క్రికెట్ పోటీల్లో 13 జట్లు తలపడగా సెమీఫైనల్స్ కు మాంబేడు, పాత గుంట, వెదురు కుప్పం, నల్ల వెంగనపల్లి జట్లు చేరుకున్నాయన్నారు. ఇదే రైతులు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీల్లో క్రీడాకారులు రాణించాలని ఆయన కోరారు

## పరమహంస యోగానంద విద్యాలయలో ముందుగానే సంక్రాంతి సంబరాలు



**శాంతిపురం మేజర్ న్యూస్**

స్థానిక మండల పరిధిలోని లిశ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలోలి అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లిశ్రీ ఆజాద్ హుస్సేన్ లి పాల్గొని సంక్రాంతి 3 రోజులు పండుగ, ఈ మూడు రోజుల యొక్క ప్రాధాన్యత లిభోగి, సంక్రాంతిలి లికనుమలి యొక్క గొప్పతనం గురించి విద్యార్థులకు తెలిపి, లిదక్షిణ భారతదేశంలోనే సంక్రాంతి పండుగకులి గల ప్రాధాన్యతను విద్యార్థులతో పంచుకున్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా లివిద్యార్థులందరూ నూతన వస్త్రాలు ధరించి సంక్రాంతికి సంబంధించిన వస్తువులు తీసుకుని వచ్చి తరగతి గదిని చక్కగా అలంకరించుకొని సంక్రాంతిని ఎలా జరపాలో అలాలిబెడ్ అంగరంగ వైభవంగా జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## భారీగా ఆమ్ ఆద్మీ పార్టీలోకి చేరిన చిత్తూరు జిల్లా వాసులు



**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్ :** ఆమ్ ఆద్మీ పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఐరాల లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలోని నియోజకవర్గాల వారీగా చిత్తూరు జిల్లా ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీలోకి చేరడం జరిగినది. ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ విధివిధానాలు నచ్చి ఆమ్ ఆద్మీ పార్టీతోనే చిత్తూరు జిల్లా అభివృద్ధి జరుగుతుందని భావించి మేమందరం ఈరోజు ఆమ్ ఆద్మీ పార్టీలోకి చేరడం జరిగినది అని తెలియజేశారు. అదేవిధంగా ఐరాల లోకేష్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి ఆమ్ ఆద్మీ పార్టీలో చేరిన చిత్తూరు జిల్లా ప్రజలకు నేను ఎల్లవేళలా మీకు తోడుగా ఉండి మీ కష్టసుఖాలను పంచుకుంటూ చిత్తూరు జిల్లా అభివృద్ధికి తోడ్పాటునందిస్తూ ఉంటానని తెలియజేశారు. ఇంకా చిత్తూరు జిల్లా ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరి చిత్తూరు జిల్లా అభివృద్ధిలో భాగమవాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## లోక కళ్యాణం కోసమే సూర్యనారాయణ హెూమం





**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్**

వరదయ్యపాలెంలోని వన్ నెస్ కోచింగ్ సెంటర్ నందు లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొప్పన రమేష్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మకర సంక్రాంతి పండుగ రోజు సూర్య భగవానుడు మకర సంక్రమణ పురుషుడుగా అశ్వవాహనమెక్కి మకరరాశి నుండి కర్కట రాశి ఎం ర్యం త వ ు ు సంచరించినని,సోమవారం 15వ తేదీ సకల జీవరాసుల ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణ స్వామి మకర రాశి ప్రవేశ ప్రారంభ శుభ సమయం నందు,ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వేద పండితులచే శ్రీ సూర్యనారాయణ స్వామివారి హెూమం జరుపుటకు సుముహూర్తము నిశ్చయించబడిందని కావున గ్రామస్తులు ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి, హెూమంలో పాల్గొని,పూర్ణాహుతి సమర్పించి శ్రీ సూర్యనారాయణ స్వామి అనుగ్రహం పొందాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లోకా ఫౌండేషన్ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరుగునని తెలుపుతూ,అదేవిధంగా ప్రస్తుతం ఉన్న సమాజంలో టెక్నాలజీ మరియు ప్రపంచీకరణ పుణ్యమా అంటూ ప్రతి ఒక్కరూ భక్తి,ఆధ్యాత్మిక చింతన,సంస్కృతి సాంప్రదాయాలకు,బంధాలు బాంధవ్యాలకు, మనశ్శాంతికి దూరమవుతున్నారని పండుగ సమయాల్లో ఇలాంటి దైవకార్యాలు మనిషిని నిజజీవితం, ప్రేమ అభిమానం కరుణ,దాన గుణానికి దగ్గర చేస్తాయని భక్తిలోనే,ముక్తి ఉంటుందని అందుకే,ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు బొప్పన రమేష్ తెలిపారు.కాగా ప్రతి పండుగకు ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని,ప్రజలకు భక్తి ఆధ్యాత్మిక చింతన వైపు తీసుకుని వెళ్లే కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బొప్పన రమేష్ తో పాటు ఏకం ఆశ్రమానికి చెందిన ప్రతినిధి ఖాదర్ భాషా పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో తిరుపతికి రెండవ ర్యాంక్

**- వాటర్ ప్లస్, 5 స్టార్ రేటింగ్స్ ర్యాంకులో సర్టిఫికేషన్**




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో తిరుపతి నగరపాలక సంస్థ అవార్డుల మోత మోగించింది. పదిలక్షల జనాభా కలిగిన పట్టణాల్లో రెండవ ర్యాంకు, జాతీయ స్థాయిలో క్లీనేస్ట్ సిటీ గా తిరుపతి నగరపాలక సంస్థ కు జాతీయ స్థాయిలో 8వ ర్యాంక్ సాధించింది. మరోమారు వాటర్ ప్లస్ సిటీ గాను, గార్బేజ్ ఫ్రీ సిటీ గా కూడా సర్టిఫికేషన్ కూడా పొందడం జరిగింది. ఈ మేరకు గురువారం న్యూడిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 2023 స్వచ్ఛ సర్వేక్షణ్ ఫంక్షన్ లో.. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖా మంత్రి హర్ దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా ఈ అవార్డులను నగర మేయర్ డాక్టర్ శిరీష , కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అధికారులు అందుకున్నారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ టిటిడి చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్లు అభినయ రెడ్డి, కార్పొరేటర్ల సూచనలు, నగర ప్రజలు, ప్రజారోగ్య కార్మికులు, అధికారులు సమిష్టి కృషి, సహకారంతోనే జాతీయ స్థాయిలో ఈ అవార్డులు దక్కాయన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 లో అవార్డులు సాధించడం పట్ల పలువురు కార్పొరేటర్లు, అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళి శ్వర్ రెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్యలు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా మీడియా అధికారి ప్రతినిధిగా అమ్మపాలెం రమణారెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

తిరుపతి బిజెపి కార్యాలయంలో నూతనంగా తిరుపతి జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా ఎన్నికైనటువంటి అమ్మపాలెం రమణారెడ్డికి తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చంద్రప్ప రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం అమ్మపాలెం రమణారెడ్డి అధ్యక్ష కార్యదర్శులను సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శులు వరప్రసాద్, తంజా మోహన్ పెనుబాల చంద్రశేఖర్, బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి గోపాల్, ఎస్వీ రమణ, పగడాల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల ఆదర్శ విద్యా భవన్‌లో సంక్రాంతి సంబరాలు

**పెనుమూరు, మేజర్ న్యూస్:**



పెనుమూరులోని తిరుమల ఆదర్శ విద్యా భవన్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తెలుగు సాంప్రదాయాలను ఉట్టిపడేలా పాఠశాలము ఎంతో అందంగా పచ్చ తోరణంలతో ముస్తాబు చేసి విద్యార్థులచే ముగ్గుల పోటీలను నిర్వహించారు. అలాగే భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతపై విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా పాఠశాలలో భోగి మంటలు వేసి పండుగ వాతావరణం నిర్వహించారు పొంగళ్లను వండి ఉపాధ్యాయుల విద్యార్థులకు పంచిపెట్టారు. ముగ్గుల పోటులో గెలిపిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ద్రాక్షాయిని, పాఠశాల సలహాదారులు జయప్రకాష్ నాయుడు, తిరుమల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏకాంబరం రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అల్మాస్ బేగం, భర్తవాని, అనిత రాణి, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# మాభూమిని చుట్టుప్రక్కల వాళ్ళు ఆక్రమిస్తున్నారు న్యాయం చేయండి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:**

పట్టణంలోని బజారు వీధిలో మాతల్లి రాచకొండ రెడ్డెమ్మ పేరున 2008 వ సంవత్సరము లో కొండూరు బాలకృష్ణమ రాజు,కొండూరు నారాయణ రాజుల వద్ద పుంగనూరు సబ్ రిజిష్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన భూమిని ప్రస్తుతం చుట్టుప్రక్కల ఆక్రమణ కు గురౌతుందని,దీని పై ఎన్నిసార్లు రెవిన్యూ వారికి పిర్యాదు చేసినా స్పందన లేదని,నేడు రాచకొండ రెడ్డెమ్మ కుమారుడు రాచకొండ లక్ష్మీకుమార్ న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరాది హరిప్రసాద్ ను కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భముగా ఉత్తరాది హరిప్రసాద్ మాట్లాడుతూ రాచకొండ రెడ్డెమ్మ ఎవరివద్దనైతే సదరు భూమిని కొన్నారో వారివద్దనుండి పుంగనూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం లో రిజిష్టర్ చేయించుకున్నారని,దాని లింకై డాక్యుమెంట్ కూడా మాకు సమర్పించారని,దీనిపై వెంటనే చౌడేపల్లి గ్రామరెవిన్యూ అధికారి కి,తాహాశీల్దార్ కి సమస్యను వివరించి తక్షణ చర్యలు తీసుకొని దగ్గరుండి సర్వే చేయిచేలా చూస్తామని ఆయన అన్నారు.

## డ్రైనేజ్ కలవా పనులకు భూమి పూజ చేసిన - బియ్యపు పవిత్ర రెడ్డి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:**



రేణిగుంట పట్టణంలో ఉన్న గౌరీ నగర్ పాంచాలి నగర్ లో పెద్ద కాలవ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీ కాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయురాలు బియ్యపు పవిత్ర రెడ్డి కొబ్బరి కాయకొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం పవిత్ర రెడ్డి మాట్లాడుతు యన్.ఆర్.జి.యస్ నిధులతో సుమారు అరవై లక్షల రూపాయల నిధులతో డ్రైనేజ్ కాలవా పనులు చేపట్టి అలాగే ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ గ్యారెంటీ పురోగతి సమిష్టి కృషితోనే సాధ్యం

**టిడిపి చెన్నై ఫోరం ఇంచార్జి చంద్రశేఖర్**

**పిచ్చాటూరు, మేజర్ న్యూస్ :**

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని మండలంలో విజయవంతంగా పూర్తి చేయాలని టిడిపి చెన్నై ఫోరం ఇంచార్జ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు గురువారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయం నందు క్లస్టర్ ఇంచార్జ్ ఇలం గోవన్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే హేమలత ఇంచార్జి హెలెన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ను సీఎం చేయడం కోసం మరో మూడు నెలలు ప్రతి కార్యకర్త, నాయకుడు అహర్నిశలు శ్రమించాల్సిన సమయం ఆసన్నమైందని వివరించారు. రోజుకు 50 ఇండ్లు చొప్పున సందర్శించి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ద్వారా ఆ కుటుంబానికి అందే ఆర్థిక సాయాన్ని వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అధికార పార్టీ నుండి ఎన్ని అవంతరాలు ఏర్పడిన ప్రతిఘటించి ఓటరుకు మనోధైర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# తులసి నాయన పల్లి వద్ద వడ్డెర ఓబన్న జయంతి



**శాంతిపురం, మేజర్‌న్యూస్:**

శాంతిపురం మండల పరిధిలోని తులసి నాయన పల్లి వద్ద వడ్డెర ఓబన్న జయంతి వడ్డెరస్టేట్ డైరెక్టర్ పెద్దన్న ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు పెద్దన్న మాట్లాడుతూ వడ్డెర ఓబన్న స్వాతంత్ర సమరయోధుడని ఆయనను కొనియాడారు ఆయన అడగజాడల్లో వడ్డరులు అంతా ఏకమై నడవాలని ఆయన సూచించారు ఈ వడ్డెర భవనానికి రాష్ట్ర మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి తొలిచనేని తులసి నాయన పల్లి గ్రామం వద్ద 88 సెంట్లు భూమిని కూడా వడ్డెర కులానికి మంజూరు చేశాడని ఆయన తెలిపాడు మంత్రివర్యులకు వడ్డెర కులస్తుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి ఉపాధ్యక్షుడు వీరభద్ర వినాయక రవి తుమ్మిసి సర్పంచ్ ఛగం రాజు కళావతి రమణప్ప మురుగేష్ దత్తరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా ఆడుదాం ఆంధ్ర పోటీలు

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**



మండల కేంద్రమైన రొంపిచెర్లలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి పోటీలు రెండవ రోజు రసవత్తరంగా మారాయి. ఈ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బ్యాట్మెంటన్ పోటీలను నువ్వా నేనా అన్నట్టు సాగాయి. పురుషుల విభాగంలో వాలీబాల్ పోటీలలో రొంపిచెర్ల -1 జట్టు ఫైనల్ లో గెలుపొందింది. మహిళల విభాగంలో బొమ్మయ్యగారి పల్లి జట్టు గెలుపొందింది. అలాగే పురుషుల విభాగంలో క్రికెట్ ఫైనల్ పోటీలలో ఆఖరి బంతి వరకు సాగిన ఉత్కంఠ పోరులో పెద్దమల్లెల జట్టు పై బొమ్మయ్యగారి పల్లి జట్టు 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. మహిళ విభాగంలో కూడా బొమ్మయ్యగారి పల్లి ఫైనల్ లో గెలుపొందింది. బ్యాడ్మింటన్ పోటీల్లో పురుషుల విభాగంలో రొంపిచెర్ల-1 గెలుపొందగా, మహిళల విభాగంలో బొమ్మయ్య గారి పల్లి జట్టు గెలుపొందింది. ఖోఖో పోటీలలో మహిళల విభాగంలో, పురుషుల విభాగంలో బొమ్మయ్యగారి పల్లి జట్లు విజేతగా నిలిచాయి. అలాగే కబడ్డీ పోటీలలో పురుషుల విభాగంలో బొమ్మయ్యగారి పల్లి జట్టు విజయం సాధించగా, మహిళల విభాగంలో చిచ్చిలివారి పల్లి జట్టు గెలుపొందింది. క్రీడా పోటీలలో 8 సచివాలయాలకు సంబంధించి 912 మంది పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లను ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ అభినందించారు.

## వైభవంగా గురు దక్షిణామూర్తి అభిషేకం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించి పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో శోభామయంగా అలం కరించి విశేష పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యా లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ కార్యనిర్వహణాధికారి కేఎస్ రామారావు, వారితో పాటుగా తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్వర్ కుమార్ కుటుంబ సభ్యులు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంజీ రెడ్డి



**రేణిగుంట, మేజర్ న్యూస్:**

సూర్య తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రేణిగుంట ఆదిత్య ఎంటర్ప్రైజెస్ అదినేత ఎంజీ రాజేష్ రెడ్డి. గురువారం ఆయన కార్యాలయంలో తన సిబ్బంది, సన్నిహితులతో కలసి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టరు. ఆనంతరం ఎంజీ రెడ్డి మాట్లాడుతు సూర్య తెలుగు దినపత్రిక, యాజమాన్యనికి సూర్య పాత్రికేయులకు అభినందనలు తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు, నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

# హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ శిక్ష

## ఫలితాలను ఇస్తున్న ప్రయారిటి పిటి కేసుల - కేసు నిరూపణకు విశేష కృషిచేసిన పోలీసులు, పీపీలకు జిల్లా ఎస్పీ అభినందనలు

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**

హత్య కేసులో ముద్దాయికి యావత్ జీవ కారాగారు శిక్ష విధిస్తూ తిరుపతి కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిటి కేసులు సత్ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు తిరుపతి జిల్లాలోని పోలీసు అధికారులకు ముఖ్యమైన కేసులను ప్రయారిటీ పిటి కేసులుగా పరిగణించి డిఎస్పీ స్థాయి అధికారులకు ఐదు గ్రేవ్ కేసులు, సీఐ స్థాయి అధికారులకు ఆరు నాన్ గ్రేవ్ కేసులు, ఎస్సై స్థాయి అధికారులకు 10 సాధారణ కేసులను జిల్లా ఎస్పీ పి పరమేశ్వర రెడ్డి విభజించి అప్పగించారు. ఇలాంటి కేసులు నేర నిరూపణకు తగిన ప్రాథమిక, భౌతిక, సాంకేతిక సాక్షాదారాలను సేకరించి కోర్టుకు సమర్పించి నేర నిరూపణ చేయాలనే ఉద్దేశ్యంతో కోర్టు మానిటరింగ్ సిస్టం ను జిల్లా ఎస్పీ ఇదివరకే ఏర్పాటు చేశారు. ఎస్.వి.యు.క్యాంపస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రకాష్ నగర్ క్వార్టర్స్, ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ లో పసుపులేటి శివశంకర్, ఆయన సతీమణి పసుపులేటి సుధారాణి నివాసం ఉండేవారు. డిసెంబర్ 19 2014న శివ శంకర్ ఇంటిలో లేని సమయంలో ఆయన తమ్ముడు పసుపులేటి మురళీకృష్ణ ఇంటికి వచ్చి, తన సొంత



వదిన పి.సుధారాణి పై చపాతీ కర్ర, మడత కత్తితో దాడి చేసి ఆమెను హతమార్చి, ఆమె వద్ద ఉన్న 67.5 గ్రాముల బంగారు ఆభరణాలను తీసుకొని పరారయ్యాడు. ఏ.నెట్టికల్లు(సుధారాణి నాన్న) దీనిపై ఎస్వీయూ క్యాంపస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు నిందితుని పై ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ పోలీస్ స్టేషన్లో ఐపిసి 302, 382, 380, 404పై హత్య కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి, రిమాండ్ చేయడం జరిగింది. సమగ్ర దర్యాప్తు అనంతరం దర్యాప్తు అధికారి(అప్పటి ఎస్వీయూ క్యాంపస్ సీఐ) రామకృష్ణ కోర్టు లో చార్జ్ సీటును దాఖలు చేశారు. కోర్టులో విచారణకు వస్తూ ఈరోజు తుది విచారణ పూర్తి అయ్యి, కేసు పూర్వాపరాలను పరిశీలించి, కేవలం డబ్బుల కోసమే పసుపులేటి మురళీకృష్ణ అనే ముద్దాయి తన సొంత వదిన పై చపాతీ కర్ర, మడత కత్తితో దాడి చేసి హతమార్చి ఆమె ధరించిన బంగారు ఆభరణాలను దొంగిలించుకు పారిపోయినాడు. ఇది నిరూపణ అవడంతో, నేరస్తునికి యావత్జీవ కఠిన కారాగార శిక్ష తో పాటు రూ.3,000/- ల జరిమానా విధిస్తూ తిరుపతి 3వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి గురునాథం గురువారం తీర్పును వెలువరించారు.

ఈ సందర్భంగా అహర్నిశలు కృషిచేసిన దర్యాప్తు అధికారి రామకృష్ణ, ఎస్.వి.యు. క్యాంపస్ సిఐ మురళీ మోహన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటనారాయణ, కోర్టు లైసెన్ ఆఫీసర్ ఎల్.ఎం. నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శేఖర్, ఎస్.వి.యు. క్యాంపస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, కోర్టు మానిటరింగ్ సిస్టం సీఐ వేణుగోపాల్, సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అభినందించి, అన్ని కేసులలో కూడా ఇలానే ముందుకు వెళ్లి బాధితులకు న్యాయం చేస్తూ నేరస్తులకు శిక్ష పడేటట్లు పనిచేయాలని సూచించారు.

## రైతు భరోసా కేంద్రాలు తనిఖీ

**తొట్టంబేడు మేజర్ న్యూస్** : తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి, చిట్టతూరు రైతుబరోసా కేంద్రాలను జిల్లా వ్యవసాయ అధికారి . ప్రసాద్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు రైతు బరోసా కేంద్రం ద్వారా చేసిన ఇ-క్రాప్ బుకింగ్ యొక్క స్థితిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. రైతులలో మాట్లాడుతూ రబీ సీజన్కు గాను తొట్టంబేడు మండలం నందు సాధారణ విస్తీర్ణము 11,250 ఏకరాలకు గాను ఇప్పటివరకు 10,200 ఏకరాలు నాటడం జరిగింది ఇందులో ఇప్పటి వరకు 6250 ఏకరాలు ఇ క్రాప్ బుకింగ్ చేయడం జరిగిదని మిగిలిన విస్తీర్ణం నిర్ణీత సమయంలో బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు...అలానే రబీ సీజన్లో 1300%మీ% మెట్రిక్ టన్నులు ముందుగా రైతు బరోసా కేంద్రాల యందు తెప్పించగా 1000 మెట్రిక్ టన్నులు అమ్ముడు పోయాయి అని మిగిలిన 300 మెట్రిక్ టన్నులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు అలానే ప్రభుత్వం పెస్టిసైడ్స్ కూడా అందుబాటులోకి తెచ్చింది అని ప్రతి రైతు బరోసా కేంద్రాల ద్వారా ఇండెంట్ పెట్టి తగిన సమయంలో వాటిని రైతులకు అందిచాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎ.డి.ఎ (ప్లాంట్ ప్రొటెక్షన్) ధనుంజయ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి , రైతు బరోసా కేంద్రాల సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చర్చకు మరమ్మత్తులు సంఘ సేవకులు కే భరత్ రెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్ మేజర్ న్యూస్:** ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి మరోసారి దాతృత్వం చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం జింగిలిపాళెంలో గల చర్చికి ఆయన మార్బుల్ టైల్స్ గురువారం ఆయన వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ.. జింగిలిపాళెం చర్చి పాస్టర్ కృష్ణమూర్తి, స్థానిక క్రైస్తవుల విజ్ఞప్తి మేరకు తాను మార్బుల్ టైల్స్ అందచేసినట్లు తెలిపారు. గతంలో ఈ చర్చికి తాను ఫ్యాన్లు వితరణ చేశానన్నారు. చర్చికి మార్బుల్ టైల్స్ వేస్తే బాగుంటుందని పాస్టర్ కృష్ణమూర్తి, స్థానికులు కోరడంతో వీటిని అందచేశానని కలవగుంట భరత్ రెడ్డి తెలిపారు. చర్చికి మార్బుల్ టైల్స్ అందచేసిన కలవగుంట భరత్ రెడ్డిని క్రైస్తవులు అభినందించారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు బాలాజీ, వంశీ, ముని రెడ్డి, కుమార్, హేమంత్, కృష్ణ తేజ, రఘు, శ్యామ్, మహేష్, రవి, సోము తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను విరమించి విధుల్లోకి వెళ్ళిన కార్మికులు, కార్మికులకు స్వీట్లు పంచిపెట్టిన కమిషనర్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి ఎఐటియుసి ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెను విరమించి విధుల్లోకి వెళ్లాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో జనామాల గురవయ్య మున్సిపల్ కార్యాలయం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పందించిన శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ బాబు కార్మికులందరినీ తన చాంబర్లోకి పిలిచి అందరికీ స్వీట్లు పంచిపెట్టి నేటి నుండి విధుల్లోకి వెళ్ళండి అని మీకు ఏ సమస్య వచ్చినా నేను అందుబాటులో ఉండి సత్వరమే పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగింది, ఈ సందర్భంగా

సిపిఐ శ్రీకాళహస్తి పార్టీ కార్యదర్శి జనామాల గురవయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు కార్మికులకు కొత్త బట్టలు ఇవ్వాలని ఈఎస్ఐ లో కొన్ని సమస్యలు ఉన్నాయి ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ లో కొన్ని తప్పులు ఉన్నాయి వాటిని. సరిదిద్దాలని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఈనెల ఆకరు లో ఉన్నతప్పులన్నీ సరిదిద్ది కడపకు వెళ్లి సవరణలు సరిచేసుకొని వచ్చేందుకు ప్రయత్నం చేయండి దానికి నేను పూర్తిగా సహకరిస్తానని చెప్పడం జరిగింది అదేవిధంగా మునిసిపల్ పట్టణం విస్తరణ పెరిగిందని కార్మికుల సంఖ్యను పెంచాలని కోరగా తదుపరి జరిగే కౌన్సిల్ మీటింగ్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది,